రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పతాకావిష్కరణ
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

అమలాపురం టౌన్: గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అమలాపురంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాల ప్రాంగణాల్లో మువ్వన్నెల జెండా ఆదివారం ఉదయం రెపరెపలాడింది. ఆయా కార్యాలయ అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక రెండో అదనపు జిల్లా కోర్టు భవనం ప్రాంగణంలో జిల్లా న్యాయమూర్తి వి.నరేష్ జెండా ఎగుర వేశారు. స్థానిక ఎన్టీఆర్ మార్గ్‌లో గల జిల్లా ఎస్పీ బంగ్లా వద్ద ఎస్పీ బి.కృష్ణారావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ఆర్మ్‌డ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు జెండా ఎగురవేశారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద జిల్లా సూపరింటెండెంట్ ప్రసాద్, పట్టణ సీఐ కార్యాయం వద్ద సీఐ పి.వీరబాబులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద డీసీవో ఎస్.మురళీకృష్ణ, స్థానిక బార్ అసోసియేషన్ భవనం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు వీరిన సాయి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెండో అదనపు కోర్టు న్యాయమూర్తి వి.నరేష్, సివిల్ జడ్జి ఎ.సాయికుమారి, స్పెషల్ మెజిస్ట్రేట్ పీవీ ప్రసాద్, న్యాయవాది, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, అసోసియేషన్ కార్యదర్శి నందిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి లక్ష్మణరావు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, ఎంపీటీసీలు రాజేశ్వరీ, పద్మ, మాకే కృష్ణమూర్తి, కాండ్రేగుల వాణీ, తిక్కా శేషుబాబు, ఎంఈఓలు కిరణ్‌బాబు, ఏడుకొండలు, కార్యదర్శి రాజమోహన్, కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు. బెండమూర్లంక పంచాయతీ వద్ద జాతీయ జెండాను అల్లా చైర్మన్ యాళ్ల దొరబాబు ఆవిష్కరించారు. మండలం వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.


అమలాపురంలోని జిల్లా కోర్టు వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా న్యాయమూర్తి నరేష్


అమలాపురంలోని ఎస్పీ బంగ్లా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు

తాళ్లరేవు: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తాళ్లరేవు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జరిగిన వేడుకలలో తహసీల్దార్ పితాని త్రినాథరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.సత్యనారాయణ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పలు ప్రైవేటు విద్యా సంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాళ్లరేవు హైస్కూల్‌లో విద్యార్థినులు చేసిన నృత్యాలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో డీటీలు సూరిబాబు, వీరబాబు, ఆర్ఐ రామకృష్ణ, ఏపీఓ తేజశ్వి, ఎంఈఓలు మంగాయమ్మ, ఉమ, నాయకులు డి.నాగేంద్ర ప్రసాద్, అత్తిలి బాబూరావు, రోళ్ల చక్రవర్తి, టి.ఈశ్వరరావు, సూరిబాబు, దొరబాబు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: 76వ గణతంత్ర వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా గంగా భవానీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ పి.రవివర్మ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగ ధనులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పౌరులంతా విద్యాభివృద్ధి సాధించాలని తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఉత్తమ అవార్డుకు ఎంపికై న మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కరరావు, రాష్ట్ర గవర్నర్‌తో విందులో పాల్గొనేందుకు ఎంపికై న పారిశుధ్య ఉద్యోగి ఖండవిల్లి రాముడులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడి నరసింహారావు, దాట్ల బాబు, విళ్ల వీరాస్వామి నాయుడు, సుధాకర్, సత్యనారాయణ రాజు, విస్తరణాధికారి లక్ష్మీ కల్యాణి, పరిపాలనాధికారి ఎస్.శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ, వెలుగు, ఐసీడీఎస్, వెటర్నరీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: పలు గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగింది. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పలివెల అశోక్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉంద్రు బాబ్జి రాజు, రూరల్ సీఐ కార్యాలయం వద్ద సీఐ ప్రశాంత కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కాలేజీలో చైర్మన్ బోణం సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. కామనగరువు పంచాయతీ వద్ద కార్యదర్శి రుద్రరాజు సూరపరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు.

కాట్రేనికోన: మండలంలో గణతంత్ర వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కాట్రేనికోన తహసీల్దారు, మండల పరిషత్ కార్యాలయాల వద్ద జెండాలను ఎగుర వేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి గంటి వెంకట సుధాకర్, చెయ్యేరు శ్రీనివాసా ఇంజినీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ శ్రీనివాస కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరం ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం అమలాపురంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా శ్రీవేంకటాచార్య అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న ఎంపీడీఓతో పాటు తానేలంక సచివాలయ ఉద్యోగి ఎస్.ఫణీంద్రలను పలువురు అభినందించారు.


ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ రవివర్మ


తాళ్లరేవు హైస్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థినుల విన్యాసాలు

అట్టహాసంగా గణతంత్ర వేడుకలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

యానాం: యానాంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆర్ఏఓ మునిస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఏఓ మునిస్వామి లు పోలీసు, ఎన్‌సీసీ, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వ్యవసాయ, విద్యుత్, వైద్యశాఖల శకటాలు అలరించాయి. పేరేడ్, సాంస్కృతిక నృత్యాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ రాజశేఖరన్, సీఐ షణ్ముగం, విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.ఎస్.దివాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పీఆర్‌సీ రాజ్‌కుమార్ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. చల్లపల్లి దంగేటి నాగభూషణం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.


యానాంలో జెండా వందనం చేస్తున్న ఆర్ఏఓ మునిస్వామి, ఎమ్మెల్యే అశోక్


దేశ రక్షణలో సైనికుల వేష ధారణలో చిన్నారులు


చల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా

3 కే రన్ విజేతకు అభినందనలు


విజేతగా నిలిచిన నరేంద్ర కుమార్

అమలాపురం టౌన్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అమలాపురంలో నిర్వహించిన 3 కే రన్‌లో పట్టణానికి చెందిన రెడ్డి నరేంద్ర కుమార్ ప్రథమ స్థానంలో నిలిచాడు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఆర్డీవో కె.మాధవి చేతుల మీదుగా ఆదివారం ధ్రువీకరణ పత్రంతో పాటు బహుమతిని అందుకున్నాడు. నరేంద్ర కుమార్ స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి కుమారుడు కావడంతో ఆమె సైతం తన తనయుడిని అభినందించారు.

ఉపాధి హామీ మేట్ మృతి

అల్లవరం: బెండమూర్లంక గ్రామానికి చెందిన ఉపాధి హామీ మేట్ పినమాల రామకృష్ణ (52) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. బెండమూర్లంకలో ఉపాధి పనులు నిర్వహించడానికి కూలీలతో కలిసి వెళ్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కూలీలు హుటాహుటిన అల్లవరం సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రామకృష్ణ మృతి పట్ల ఉపాధి హామీ సిబ్బంది, కోఆప్షన్ సభ్యులు పల్లి జేమ్స్‌రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రేవు సుందరరావు సంతాపం వెలిబుచ్చారు.

గొల్లవిల్లిలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు

ఉప్పలగుప్తం: శివరాత్రి సందర్భంగా మండలంలోని గొల్లవిల్లిలో అరిగెల శ్రీరంగయ్య (ఏఎస్ఆర్) జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రకటించారు. గ్రామంలోని శ్రీరంగయ్య నివాసంలో ఆదివారం విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ పోటీలు ఫిబ్రవరి 26, 27, 28, మార్చి 1వ తేదీల్లో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, ప్రధాన కార్యదర్శి అరిగెల నరేష్, గుత్తుల శ్రీనివాస్, గుత్తాల సుభాష్, గనిశెట్టి ఆదినారాయణ, అరిగెల నానాజీ, ఉంద్రు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో వీఆర్ఏ మృతి


వీఆర్ఏ కనకదుర్గారావు

ముమ్మిడివరం: ముమ్మిడివరం వీఆర్ఏగా పని చేస్తున్న దివి కనకదుర్గారావు(55) ఆదివారం గుండె పోటుతో మృతి చెందారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన దుర్గారావు గుండె పోటుకు గురై మృతి చెందాడు. ఆయనకు భార్య కనకదుర్గ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దుర్గారావు అకాల మృతికి రెవెన్యూ సిబ్బంది ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

మృతురాలి నేత్రాలు దానం


వూడా హిమావతి (ఫైల్)

తాళ్లరేవు: ఓ దినపత్రికలో పని చేస్తున్న తాళ్లరేవు మండల విలేకరి వూడా వెంకటరమణ సతీమణి వూడా హిమావతి (45) ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా ఆమె నేత్రాలను బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేశారు. విలేకరి వెంకట రమణను పలువురు పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, కూటమి నాయకులు గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, అత్తిలి బాబూరావు, వాడ్రేవు వీరబాబు, దడాల బుజ్జిబాబు, దడాల జగదీశ్వరరావు, జక్కల ప్రసాద్, టేకుమూడి ఈశ్వరరావు, నడింపల్లి వినోద్, సత్తిబాబు, మూర్తి, కుమార్, తాళ్లరేవు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు వెంకటరమణ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల


మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న పార్టీ జిల్లా నాయకులు

అమలాపురం టౌన్: నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరగనున్న సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలను జిల్లా నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్లను స్థానిక గడియారం స్తంభం సెంటరులో పార్టీ నాయకులు ఆదివారం విడుదల చేశారు. జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు రాష్ట్ర మహాసభల్లో చర్చకు రానున్న అజెండాను వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తాడి శ్రీరామ్, విత్తనాల రాంబాబు, జి.దుర్గాప్రసాద్, ఎస్.బలరాం, పి.రామచంద్రరావు, కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ ధర్నా


అమలాపురం గడియారం స్తంభం సెంటర్‌లో ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

అమలాపురం టౌన్: కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడ్ల రద్దును కోరుతూ స్థానిక గడియారం స్తంభం సెంటరులో పలు కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు ఆదివారం ధర్నా నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేసేంతవరకూ, కార్మికులను నష్ట పరిచే లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకూ తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ పదేళ్ల పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, పౌర హక్కులకు భంగం వాటిల్లిందని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, నూకల బలరామ్, కోశాధికారి కె.కృష్ణవేణి, జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పీతల రామచంద్రరావు ధర్నాలో మాట్లాడారు. జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు వి.మోహనరావుతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు ఎం.భాస్కరరావు, ఈశ్వరి, రాంబాబు, పి.శివ, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి ఏసీ బహూకరణ


పాతకోరంగి శివాలయానికి ఏసీ బహూకరిస్తున్న దాతలు

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ పాతకోరంగి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ కురంగేశ్వర స్వామి ఆలయానికి పలువురు దాతలు ఏసీని బహూకరించారు. తాళ్లరేవు గ్రామానికి చెందిన ఏఎస్ఎంలు కామాడి కుమారి, కామాడి రాజేశ్వరి, కర్రి ధనలక్ష్మి, కర్రి దుర్గా ప్రసన్న కుమార్, చెక్కా ఆది నారాయణ, రమ్య తదితరులు ఆలయ ఈఓ కెవీవీ వేణుగోపాల్‌కు ఆదివారం ఏసీని అందజేశారు.

ప్రజా నాయకుడు శ్రీనుబాబు


శ్రీనుబాబుకు నివాళులర్పిస్తున్న పొన్నాడ, పితాని బాలకృష్ణ, మాజీ ఎంపీ హర్షకుమార్, ఎంపీ హరీష్ మాధుర్‌లు

కాట్రేనికోన: బలుసుతిప్ప గ్రామ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు శ్రీనుబాబని ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ అభిప్రాయ పడ్డారు. బలుసుతిప్పలో సర్పంచి మల్లాడి ఏడు కొండలు అధ్యతన మాజీ సర్పంచి ఇసుకపట్ల శ్రీనుబాబు సంతాప సమావేశం జరిగింది. సంతాప సభకు హాజరైన ఎంపీ గంటి హరీష్ మాధుర్, మాజీ ఎంపీ జీవి హర్షకుమార్, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌లు ఆయన చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనుబాబు కుటుంబ సభ్యులను పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. జెడ్పీటీసీ నేల కిషోర్, సల్లా నరసింహమూర్తి, మల్లాడి ఆదినారాయణ, బర్రే రాంబాబు, ఓలేటి సతీష్, గంటి వెంకట సుధాకర్, నాతి అలివేణి, దున్నా జనార్ధనరావు, దళిత నాయకులు ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు గుర్తింపు






కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావుల నుంచి అవార్డు అందుకుంటున్న అమలాపురం మున్సిపల్ డీఈఈ నాగ సతీష్, స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ, అవార్డులు సాధించిన ఉద్యోగులతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటరావు, స్నేహిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు స్వర్ణలత, అవార్డు అందుకుంటున్న సమనస డీపీఎస్ విద్యార్థులు

గణతంత్ర దినోత్సవ వేళ వరించిన అవార్డులు


కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకుంటున్న తాళ్లరేవు తహసీల్దార్ త్రినాథరావు

తాళ్లరేవు: తాళ్లరేవు తహసీల్దార్ పితాని త్రినాథరావు ఉత్తమ తహసీల్దార్ అవార్డును అందుకున్నారు. ఆదివారం కాకినాడలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ పురస్కారాన్ని కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. 1986లో సర్వీస్ కమీషన్ ద్వారా కాజులూరులో జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులైన త్రినాథరావు కలెక్టరేట్‌లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌గా సేవలందించారు. 2000 సంవత్సరం నుంచి 2003 వరకు తాళ్లరేవు ఆర్ఐగా పని చేశారు. ఏపీ ఎన్జీఓ సంఘం, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌లలో వివిధ హోదాలలో పని చేశారు. జిల్లా రెవెన్యూ శాఖలో 38 ఏళ్ల పాటు చేసిన విశేష సేవలకుగానూ త్రినాథరావు ఈ అవార్డును అందుకున్నారు.

అమలాపురం టౌన్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గానూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలాపురం మున్సిపల్ డీఈఈ సీహెచ్. నాగ సతీష్ అవార్డు అందుకున్నారు. స్థానిక బాలయోగి స్టేడియంలో ఆదివారం ఉదయం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల వేదికపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావుల చేతుల మీదుగా డీఈఈ నాగ సతీష్‌కు ఈ అవార్డును ప్రదానం చేశారు.

ఉప్పలగుప్తం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ హోదాలలో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రాలు అందాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పాములను సంరక్షణ చేస్తూ, ప్రజల ప్రాణాలకు అండగా నిలుస్తున్న భీమనపల్లి గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ జంపన గణేష్ వర్మకు కలెక్టర్ మహేష్ కుమార్ పురస్కారం అందించి అభినందించారు.

అమలాపురం రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ శాఖకు నాలుగు అవార్డులు వచ్చినట్లు జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరావు తెలిపారు. జిల్లాలో పీకేసీసీ ద్వారా రైతులకు రుణ సదుపాయం కల్పించిన రామచంద్రపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఓ.రామకృష్ణ, లక్కవరం పశువైద్యాధికారి డాక్టర్ సూర్యనారాయణ రాజు, అత్యధికంగా పశు బీమా చేయించినందుకు గానూ ఎల్. గన్నవరానికి చెందిన పశు వైద్య సహాయకులు టి. రమేష్, పశు వైద్యశాలలో ఉత్తమ సేవలకు గానూ అమలాపురం పశు వైద్యశాల అటెండెంట్ కె.రత్నరాజుకు అవార్డులు వచ్చినట్లు తెలిపారు.

సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న కామనగరువు స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు కుంచే స్వర్ణలత ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. అమలాపురం మండలం సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు తయారుచేసిన 'పులస- డోంట్ లెట్ అవర్ గెస్ట్ డిసెప్పియర్' ప్రాజెక్ట్‌కు జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా డీపీఎస్ విద్యార్థులు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

బైక్ వద్దు.. సైకిల్ ప్రయాణమే ముద్దు


అమలాపురంలో విద్యార్థులు నిర్వహించిన సైకిల్ ర్యాలీని పర్యవేక్షిస్తున్న పట్టణ సీఐ వీరబాబు, ఎస్సైలు

అమలాపురం టౌన్: రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జర భద్రంగా వెళ్లాలని నినదిస్తూ అమలాపురం పుర వీధుల్లో వందలాది మంది విద్యార్థులు ఆదివారం సాయంత్రం నిర్వహించిన సైకిల్ ర్యాలీ ఆలోచింప జేసింది. పట్టణ సీఐ పి.వీరబాబు, ట్రాఫిక్ ఎస్సై ఏసుబాబు, పట్టణ ఎస్సై కిషోర్‌బాబుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో స్థానిక శ్రీ వాగ్దేవి స్కూలు విద్యార్థులు పట్టణంలో ప్రధాన రోడ్లపై కలియ తిరిగారు. వడ్డిగూడెం, సుబ్బారాయుడి చెరువు సెంటరు, హైస్కూలు సెంటరు, గడియారం స్తంభం సెంటరు, మెయిన్ రోడ్డు, ఆర్టీసీ బస్ స్టేషన్ వరకూ ర్యాలీ చైతన్యవంతంగా సాగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సైకిల్ ప్రయాణమే సురక్షితమన్న సందేశంతో విద్యార్థులు తమ సైకిళ్లకు ప్ల కార్డులు పెట్టుకుని నినాదాలు చేశారు. ర్యాలీలో శ్రీ వాగ్దేవి స్కూలు డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఇంజినీర్ల క్రీడా సంబరాలు ప్రారంభం

అయినవిల్లి: గ్రామ సచివాలయ ఇంజినీర్ల సంఘం ఆధ్వర్యంలో డ్రీమ్-2కే25 క్రీడా సంబరాలను జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి పి.కృష్ణారెడ్డి ముక్తేశ్వరం జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, క్రీడలతో ఉద్యోగులకు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డీఈఈ అన్యం రాంబాబు, అమలాపురం పీఆర్ డీఈఈ పీఎస్ రాజ్‌కుమార్, సంఘ ప్రతినిధులు కాలే సురేష్, గోవింద్‌బాబు, షాలేంరాజ్ తదితరులు పాల్గొన్నారు.